వంటిల్లు ఉంది అందుచేత ముందు రాదని, బాబుని తీసుకెళ్తాను తర్వాత మీరు రావొచ్చు అన్నాడు ఆనంద్

ఆ మాట ముందే చెప్పలేక పోయావురా బాబూ? అందరం వెళ్ళిపోవడమేమోననుకొని సామానంతా సర్దేసాం ఇప్పుడు చూడు మూటగట్టినవి విప్పు సర్దుకోవాలి అంది శ్యామలమ్మ

అక్కర్లేదమ్మా' ఈ ఇల్లు ఖాళీ చేసేస్తున్నాం అక్కడ, ఇక్కడ ఇంటికి అద్దె ఇవ్వాలంటే నా జీతం ఇళ్ళ అద్దెకే వస్తుంది

మరి . మేం

మన తాటాకింట్లో ఉండొచ్చు కదా' వారం క్రితం ఖాళీ చేసేరని ఉత్తరం రాసారుగా నాన్నగారు. "

'వాళ్ళు ఖాళీ చేసింది ఇల్లు అక్కడ కూడా కారిపోతుందని, వెనుక వైపు గోడ పడిపోయేలా ఉందని' 'ఆ ఇంట్లో ఎలా ఉండమంటావురా మమ్మల్ని?" అని అనాలనుకున్న శ్యామలమ్మ ఎందుకో ఆ మాట అనలేకపోయింది....

అప్పటికే ఆమె తల్లి మనసు బాధతో గిలగిలలాడి పోవడం మొదలు పెట్టింది. .

భార్య, కొడుకుతో హైదరాబాదు వెళ్ళిపోయాక ఆనంద్ నుండి ప్రతివారం ఒక ఉత్తరం వస్తుండేది ముందు అయిదారు ఉత్తరాల్లో ఇల్లు ఇంకా దొరకలేదని, ప్రతిరోజూ సిటీ అంతా తిరుగుతూ ప్రయత్నిస్తున్నానని, దొరికిన వెంటనే వచ్చి మిమ్మల్ని తీసుకెళ్తానని వ్రాసేవాడు ఆ తర్వాత వచ్చిన ఉత్తరాల్లో క్షేమ సమాచారాలు వ్రాసేవాడే గాని ఇంటి గురించి, తల్లిదండ్రుల్ని తీసుకెళ్ళడం గురించి ఏమీ వ్రాసేవాడు కాదు

ప్రతి నెలా మూడు నాలుగు తారీఖుల్లో రెండు వందలు మాత్రం పంపించేవాడు అప్పుడప్పుడూ నూటయాభై పంపించేవాడు

అబ్బాయి నుండి ఉత్తరాలు, మనియార్డర్లు వస్తున్నాయి గాని వాటిలో మనల్ని తీసుకు వెళ్ళే వైనం ఏమీ ఉండడం లేదేమిటండి? ఒకసారి భర్తను అమాయకంగా అడిగింది శ్యామలమ్మ

రఘురామయ్యగారు ఆ మాటకు బావగర్భితంగా నవ్వుతూ ఎచ్చిదానా! రెక్కలొచ్చిన పక్షి తనొక్కర్తే తన యీడు వాళ్ళతో కలసి ఎగిరిపోతుంది గాని తల్లిదండ్రుల్ని రమ్మంటుందా? తీసుకెళ్తుందా? అని అన్నారాయన

అదేమిటండి అలా అంటారు?

అవును శ్యామలా' నాకు అలాగే అన్పిస్తుంది పెంచి పెద్ద చేయడం పెద్దవాళ్ళ బాధ్యత పెరిగి ప్రయోజకులై పెంచిన వాళ్ళను చూడ్డం చిన్నవాళ్ళ బాధ్యత. చిన్నవాళ్ళు తమ బాధ్యతను విస్మరిస్తే బాధపడటం, ఆ బాధను గుండెలోనే దాచుకోవడం తప్ప అడిగే హక్కు పెద్ద వాళ్ళకి ఎక్కడుంది?

సరిగ్గా అదేమాట ఓ మూడు నెలల క్రితం ఆనంద్ ఆఫీసు పని మీద వచ్చినప్పుడు అన్నాడు తల్లితో

పిల్లల్ని కన్న తర్వాత పెంచడం కన్న ఆ తల్లిదండ్రుల బాధ్యత పెరిగి పెద్దయిన తర్వాత తల్లిదండ్రులను చూడడం పిల్లల బాధ్యత ఆ విషయం నాకు తెలుసు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం వేరు, సక్రమంగా నిర్వర్తించడం లేదని అనుకోవడం వేరు నేను మాత్రం నా బాధ్యతను సక్రమంగానే నిర్వర్తిస్తున్నానని అనుకుంటున్నాను.

రెండొందలు పంపడమే నువ్వు నిర్వర్తిస్తున్న బాధ్యతరా' కాని ముసలి వయస్సులో తల్లిదండ్రులకు పిల్లల తోడు, నీడ, ఆదరణ కావాలిరా' వాటిని సమకూర్చడం నీ బాధ్యత కాదా?

మీ గురించే మీరు ఆలోచిస్తున్నారు గానీ, నా భార్యా పిల్లల బాధ్యత కూడా నాదేనని మీరు ఆలోచించడం లేదు '

"నీ భార్యాపిల్లల్ని చూడొద్దని ఎవరంటార్రా? నువ్వు చూడకపోతే వాళ్ళను ఎవరు చూస్తార్రా? పిల్లల్ని పెద్ద చేయాల్సిన బాధ్యత పెద్దవాళ్ళదే' కాబట్టే మీ నాన్నగారు నీ గురించి అంత కష్టపడేవారు బాబూ' కాని . శ్యామలమ్మ ఇంకా ఏదో అనబోయింది కాని ఆనంద్ మధ్యలోనే. అందుకున్నాడు .

అవునవును నాన్నగారు నా గురించే కష్టపడ్డారు ' తన బంధువుల్ని, నీ బంధువుల్ని చూసి చూసి ఇల్లు గుల్ల చేసారు అందరితో పాటూ నన్నూ చూసారు కాని. ఆ అందరూ మీకు ఇప్పుడేమైనా సాయం చేస్తున్నారా?

వాళ్ళు చూస్తారని మేం ఎప్పుడూ అనుకోలేదురా ఈ రోజు వాళ్ళ సాయాన్ని ఆశించడానికి వింటేనే కడుపు నిండే నీ మాటలు ఏమై పోయాయిరా ? నీ మాటలు నా కడుపును



కోసేస్తున్నాయి . బయటకి వెళ్ళారు కాబట్టి సరిపోయింది. నాన్నగారు ఈ మాటలు వింటె ఏమై పోతారో తెలుసా?

అమ్మా! మీ మీద ప్రేమ లేకపోతే అక్కడ్నుండి అటే వెళ్ళిపోయేవాడ్ని . ఇలా వచ్చిఉండేవాడ్ని కాదు . వచ్చిన వాడితో బాధ కలిగించే మాటలు మాట్లాడకమ్మా! అక్కడింకా ఇల్లు దొరకలేదు దొరికుంటే మీరు కూడా మాలోనే ఉండేవాళ్ళు . అప్పుడు ఈ సమస్య, ఇలాంటి మాటలు వచ్చి ఉండేవి కావు . అని విసుక్కున్నాడు ఆనంద్

ఆ తర్వాత ఆనంద్ దగ్గర్నుండి ఒకటి అరా తప్ప తరచుగా ఉత్తరాలు రాలేదు

ఒకసారి 'రాజు' వచ్చాడు . రాజు ఆనంద్‌తో కలసి చదువుకున్నాడు . ఇద్దరూ మంచి స్నేహంగా ఉండేవారు . పరీక్షల్లో ఆనంద్, రాజు కలసి చదువుకునే వారు . శ్యామలమ్మ, రఘురామయ్య గారితో కూడా చనువుగా మాట్లాడేవాడు

ఎక్కడ చేస్తున్నావు బాబూ? అని అడిగింది శ్యామలమ్మ రాజుని

ఎపిఎయిర్స్‌లో నండి

నీకు ట్రాన్స్‌ఫర్లుండవా బాబూ?

ఉండవండి

ఇక్కడున్నామని ఎలా తెల్సింది బాబూ? మీ వాళ్ళందరూ బాగున్నారా?

బాగానే ఉన్నారండి . ఆ ప్రక్క వీధిలో పనుండి వచ్చాను . ఆ మధ్య నేను హైదరాబాదు వెళ్ళి ఆనంద్‌ని కలిసాను . అప్పుడు చెప్పాడు వాడు మీరు ఈ ఇంట్లో ఉంటున్నారని . ఎలాగూ ఇంతవరకూ వచ్చాను కదా చూసిపోదాం అని వచ్చాను . అయినా మీరు ఇక్కడెందుకండి ఉండడం, వాడితో పాటే హైదరాబాదులో ఉండొచ్చుగా? అన్నాడు రాజు

'బాగానే ఉండేది బాబూ! అక్కడ ఇల్లు దొరకడం కష్టమట కదు నాయనా? మా అందరికి సరిపోయే ఇల్లు దొరికింతర్వాత వచ్చి తీసుకెళ్తాను అన్నాడు . ప్రతి నెలా మాకు కొంత పంపిస్తున్నాడు . కొడుకు, కోడలితో కలసి ఉండాలని నాకూ మీ నాన్న గారికి ఎంతో ఇదిగా ఉంది కానీ ఆ భగవంతుడు మమ్మల్ని ఎప్పుడు కరుణిస్తాడో? నీలా ట్రాన్స్‌ఫర్లు లేని ఉద్యోగం వచ్చినా బాగుండేది వాడికి . ఆ మధ్య ఆఫీసు పనిమీద ఈ ఊరొచ్చి ఇలా వచ్చాడు . అప్పుడు నాకు . వాడికి మాటా మాటా వచ్చింది . ఇల్లు దొరక్క వాడు కూడా నానాయాతన పడుతున్నాడులా ఉంది . నా మాటలకు విసుక్కున్నాడు . అని చెప్పింది శ్యామలమ్మ

రాజు కాసేపు ఏమీ మాట్లాడలేదు

వెళ్ళొస్తానని చెప్పి లేచి నిలబడ్డాడు . వెళ్ళ బోయిన వాడల్లా ఆగి

"ఏమండీ? చెప్పకుండా వెళ్ళి పోదామనుకున్నాను గానీ ఎందుకో చెప్పకుండా ఆగలేకపోతున్నాను ఆనంద్ నాకు అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తుంటాడు .. ఓ వారం క్రితం నేను

# కొత్త జీవితం

హైదరాబాదు ఆఫీసు పని మీద వెళ్ళి ఎలాగూ ఇక్కడే ఉన్నాడు కదా అని ఇల్లు వెతుక్కొని ఆనంద్ దగ్గరకు వెళ్ళాను . 'ఇప్పుడు వాడు ఉంటున్న ఇల్లు పెద్దదే! మరో నలుగురున్నా ఆ ఇల్లు సరిపోతుంది . మీ గురించి వాడిని అడిగితే 'ఊరూరా మేం తిరగలేం, ఇక్కడే మన తాటాకింట్లో ఉంటాం' అని మీరన్నారని చెప్పాడు నాతో . వాడికి ఈమధ్యనే ప్రమోషన్ వచ్చిందట . హెడ్డాఫీస్‌లో అయితే రిస్క్ లేకుండా హాయిగా ఉంటుందని, పైగా ప్రమోషన్ల సమయంలో ట్రై చేసుకోడానికి ఏలుంటుందని చెప్పి పెద్ద పెద్ద వాళ్ళను పట్టుకొని ట్రై చేసుకొని ఇక్కడనుండి కావాలనే ట్రాన్స్‌ఫర్ తెప్పించుకున్నాడట . వాడు చెప్పినవి, మీరు చెప్పినవి పొంతన కుదరక పోవడం వల్ల నాకు అనుమానం వచ్చింది . అయినా చెప్పకుండా వెళ్ళిపోదాం అనుకున్నాను గానీ ఎందుకో అలా చేయలేక పోయాను . ఈ విషయాలన్నీ చెప్పి మిమ్మల్ని బాధ పెట్టాను. క్షమించండి . అని అన్నాడు రాజు..

నవమాసాలూ మోసి, పిల్లల ఆలనా పాలనా చూడ్డం కోసం వాళ్ళకి జన్మనిచ్చిన ప్రతిసారి మృత్యువుతో పోరాడి గెలిచి వచ్చి, పెంచి, తడబడుతున్న అడుగులకు నడక నేర్పి, మాటనేర్పి, పెద్ద చేసి, ప్రయోజకుల్ని చేసి తర్వాత నడవలేని వయసులో చేయూతనిచ్చి నడిపిస్తారని ఆశపడే తల్లిదండ్రులికి చివరికి పిల్లలు చేయూత నివ్వకుండా ఛీ కొడుతుంటే ఆ తల్లిదండ్రులు ఎలా మనగలరు? ఎలా నడవ గలరు? ఎలా నవ్వగలరు? ఏమని ఏడవ గలరు?

వాడిలో ఈ మార్పు ఎందుకొచ్చింది? ఎలా వచ్చింది?

ఆ ప్రశ్నలకు తనలో తనే పిచ్చిగా నవ్వుకుంది శ్యామలమ్మ .

పిందె పెరిగి కాయై, పండై రాలిపోయిందా? మెదడు పెరిగి, వికసించి వెర్రిదై పోయిందా? ఏమో!?

రాజు వెళ్ళి పోయాక శ్యామలమ్మ ఏకధాటిగా కన్నీరు కార్చిందే గానీ భర్తకు ఏమీ చెప్పలేదు

రోజూ లైబ్రరీకి వెళ్ళి మరలా భోజనం సమయానికి వచ్చే భర్త ఆ రోజు వాలు కుర్చీలో కూర్చొని మౌనంగా ఉండడం శ్యామలమ్మలో ఆశ్చర్యాన్ని అనుమానాన్ని కలిగించింది

ఇవాళ అలా ఉన్నారేమిటండి? లైబ్రరీకి వెళ్ళలేదు శెలవా? అని అడిగింది

రఘురామయ్య గారు తలెత్తి భార్య కళ్ళల్లోకి సూటిగా చూసారు . అతని కళ్ళల్లో ఉన్న భావాన్ని చదవలేక పోయింది శ్యామలమ్మ .

'శెలవు కాదు శ్యామలా! ఉంది . కానీ నేనే వెళ్ళలేదు" అన్నారు

శ్యామలమ్మ వంట గదిలోకి వెళ్ళబోయింది గానీ "శ్యామలా!" అని భర్త ఎలవడంతో వెనక్కి తిరిగి చూసింది

శ్యామలా! నీకి విషయం తెలుసా?

ఏమిటండి?

'అదే, మన ఆనంద్‌బాబు ఈ ఊరు వచ్చాడట ఆఫీసు పని మీద

ఎప్పుడండి?

మొన్న . క్రిందటిసారి వచ్చినప్పుడు మనల్ని చూసేందుకు వచ్చాడు . ఈసారి అటే వెళ్ళిపోయాడట . క్రిందటిసారి వచ్చినప్పుడు నేనేమి అనలేదుకదూ వాడిని? నువ్వుగాని ఏమైనా అన్నావా?

వాడొచ్చాడని ఎవరు చెప్పారు మీకు?

ఉదయం బజార్లో రంగనాథం కన్పించి చెప్పాడు . వాళ్ళబ్బాయికి కన్పించాడట . రైల్వే స్టేషన్లో . నిన్న గోదావరికి వెళ్ళిపోయాడట

శ్యామలమ్మ బారంగా నిట్టూర్చింది

వాడి ఉద్దేశం ఏమిటో, ఎందుకు వాడిలా ప్రవర్తిస్తున్నాడో నాకు అర్థంకావడం లేదు . నీకు చెప్పలేక పోతున్నాను గాని అప్పుడప్పుడూ నేనెంత బాధపడుతున్నానో తెలుసా? మొన్న వచ్చినప్పుడు వాడ్ని గమనించావా? అదోలా ఉన్నాడు, ఏ విషయమూ వివరంగా మాట్లాడలేదు . తప్పదన్నట్టు, తప్పించుకోవాలన్నట్లుగా ఉన్నాడు వీలైనంత తక్కువ మాట్లాడి వెళ్ళిపోయాడు ఇంక ఇప్పుడు రావడం కూడా మానేసాడు . బాధగా అన్నారు రఘురామయ్యగారు

నేను కూడా వాడిని ఏమీ అనలేదు . పోన్లెండి, వాడికేం కష్టాలున్నాయో, వాడిని అలాగే ఉండనీయండి . ఈ విషయం గురించి మీరు ఎక్కువగా ఆలోచించి మనసు పాడుచేసుకోకండి అని శ్యామలమ్మ వంటగదిలోకి వెళ్ళిపోయింది

అప్పటినుండి రఘురామయ్యగారు . అదోలా ఉంటున్నారు. కొడుకు గురించి ఏవేవో మాట్లాడుతున్నారు, బాధపడుతున్నారు . అప్పుడప్పుడూ కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు

తన సంసార జీవితంలో శ్యామలమ్మ ఎప్పుడూ భర్త కోపాన్ని, రోషాన్నే చూసిందిగానీ అతని కళ్ళల్లో కన్నీళ్ళను ఎప్పుడూ చూడలేదు . అతని వైపు వాళ్ళకో, ఆమె తరపు వాళ్ళకో ఎప్పుడూ ఏదో విధంగా సాయపడుతూ, అప్పులు చుట్టు వైపులా వున్నా, ఎంత డబ్బు తెచ్చినా చాలకపోయినా ధైర్యంగా ఉండడమే చూసింది గానీ ఇలా డీలాపడిపోవడం ఎప్పుడూ చూడలేదామె

ఒక రోజు . 'శ్యామలా! ఇంట్లో బియ్యం ఉన్నాయా? అని అడిగారు రఘురామయ్యగారు

శ్యామలమ్మ తల వంచుకుని లేవన్నట్లుగా తలూపింది

ఏవేం లేవో చెప్పు . షావుకార్ని అరువు అడిగి తీసుకొస్తాను

ఏవండి! ఒక్కసారి

భృకుటి ముడిచి 'ఏమిటన్నట్లు'గా భార్య వైపు చూసారు

ఒక్కసారి అబ్బాయి దగ్గరకు వెళ్దామా?' అని'

భయంగానే అడిగింది శ్యామలమ్మ

ఎందుకు శ్యామలా? ఇన్నాళ్ళైనా రమ్మనని వాడింటికి మనం వెళ్ళడం ఎందుకు? మనకి వాడు ఆధారం కాలేకపోయాడు కాదని నాకు తెలిసిపోయింది!

'పోనీ ఒక్కసారి వెళ్ళి అడుగుదా మండి '

అంటే వాడింటి ముందు నిల్చొని అడుక్కుందామా?'

'తల్లిదండ్రులం అడుక్కోవడం ఎలా అవుతుందండి?'

జరుగుతున్నవాడు అడుగుతాడు జరగని వాడు అడిగితే అడుక్కుంటున్నాడు అని అంటారు

ఈ అనడంలో బంధాలు, రక్తసంబందాలు ఇవేమి పరిగణింపబడవు ఇంక ఆ ఆలోచన పెట్టుకోకు శ్యామలా! నేనున్నంత కాలం, నీకేం ఫర్వాలేదన్న నమ్మకం నీకుంటే నువ్వా ఆలోచన మానెయ్

ఆ తర్వాత శ్యామలమ్మ ఏమి మాట్లాడలేదు కాని ఆమెను కొడుకు గురించిన, భర్తను గురించిన ఆలోచనలు తేనెటీగల్లా ముసురు కుంటున్నాయి

ఆయనకు తను వాడి గురించి ఏమి చెప్పలేదు ఆయనకు అవన్నీ చెప్పేసి ఉంటే ఇంకెంతలా బాధపడేవారో? చెప్పకుండా నేను మంచి పనే చేసాను! అయినా ఆయన వాడి గురించి వాడి మనసును పసిగట్టేసి నట్టున్నారు

అలా భర్త గురించి ఏవేవో అనుకుంది శ్యామలమ్మ ఈ మధ్య రఘురామయ్యా గారిలో రోజు రోజుకి ఏదో మార్పొస్తుంది దిగులుగా ఉన్నా అతని ముఖంలో ఏదో తెగువ కన్పిస్తుంది ఎక్కడెక్కడికో వెళుతున్నారు ఎప్పుడో వస్తున్నారు అలసిపోయినట్లుగా ఉంటున్నారు తింటున్నంత సేపూ ఏవో ఆలోచనల్లో పడిపోయినట్లుగా ఉంటున్నారు ఏదో తిన్నాననిపించి లేచిపోతున్నారు

ఎక్కడో ఉరుము ఉరిమింది!

ఉలిక్కిపడి శ్యామలమ్మ ఈ లోకంలోకి వచ్చింది నెమ్మదిగా లేచి గుమ్మం ధగ్గరకు వచ్చి వంగొని బయటికి చూసింది

వర్షం ఇంకా పడుతూనే ఉంది

చూరు నీరు దారలా కారుతుంది

నెమ్మదిగా అక్కడే గుమ్మం దగ్గర చతికిలబడి పోయింది శ్యామలమ్మ

మళ్లీ ఆలోచనలు

ముసురుతున్న ఆలోచనలను బలవంతంగా ప్రక్కకు నెడుతున్నా ఆలోచనలు ఆమె మెదడును దొలిచెయ్యక మానడంలేదు

ఏమిటో ఈ జీవితం? పుట్టడం, పెరగడం, ముసలివాళ్లం కావడం ఎప్పుడూ ఆదారం కోసం ప్రాకులాడ్డమేనా జీవితం అంటే?

ఏవేవో అలా ఆలోచిస్తున్న శ్యామలమ్మ

శ్యామలా! అన్న పిలుపు విని బయటికి చూసి గబుక్కున లేచి లోపలకు వెళ్లి చెంబులో నీళ్లు పట్టుకొని వచ్చింది

కాళ్లు కడుక్కుని గొడుగు మూసేసి లోపలకు వచ్చి గొడుగును ఓ మూల పెట్టారు రఘురామయ్యగారు పై తువాలుతో ముఖం తుడుచుకొని దాన్ని దండే మీద వేసి అలసి పోయినట్లుగా నిట్టూర్చి వాలుకుర్చీలో కూలబడ్డారు

గుమ్మం దగ్గర నిలబడ్డ శ్యామలమ్మ ఎక్కడికి వెళ్లారండి? అని అడిగింది భర్తను

చెప్తాను గానీ, ఈ ఒక్క రోజు బాగా ఆకలి వేస్తుంది ముందు వడ్డించు అన్నారు

రఘురామయ్యగారు మౌనంగా ఉన్నా అతని ముఖంలో క్రొత్తగా ఏదో ప్రశాంతత కన్పించింది శ్యామలమ్మకు

భోజనం చేయడం ముగించేస చేయి తుడుచుకుంటూ వాలు కుర్చీలో కూర్చుంటుంటె పోస్ట్‌మాన్ వచ్చాడు 'మనియార్డర్' అంటూ

రఘురామయ్యగారు బయటికి వెళ్లి ఒక నిముషంలో లోపలకు వచ్చేసారు

అబ్బాయి ఎంత పంపాడండి?

ఏమో శ్యామలా, నే చూడ్లేదు

రఘురామయ్యగారి ఆ సమాదానం శ్యామలమ్మకు ఏమీ అర్ధంకాక అదేమిటండి? అని అడిగింది

మనియార్డరు నేను తీసుకోలేదు వెనక్కి పంపేయమని చెప్పాను

శ్యామలమ్మ తెల్లముఖం వేసింది.

ఏం శ్యామలా? అలా అయిపోయావ్?

అబ్బే ఏం లేదండి! తడబడుతూ అంది శ్యామలమ్మ

రఘురామయ్యగారు వాలు కుర్చీలో కూర్చొని 'శ్యామలా! వాడు పంపుతున్నది మనకేమైనా సరిపోతుందంటావా? అని అడిగారు

ఆ కుర్చీ దగ్గరే చాపమీద కూర్చున్న శ్యామలమ్మ సమాదానంగాఏమీ చెప్పలేదు


చెప్పు శ్యామలా! నా సంపాదన, నా ఖర్చు నీకు తెలుసు డబ్బుకెందుకో నేనెప్పుడూ విలువనివ్వలేదు వాడు పంపుతున్నది చూస్తుంటే నాకు నవ్వాలో ఏడ్వాలో అర్ధంకావడం లేదు

అప్పుడు చెప్తే మాత్రం వినేవారా? ఎవరో బాగుండలేదని చెప్పి అందరి కష్టాలోకి దూకి సాయం చేయనక్కర్లేదని ఎన్నోసార్లు అన్నాను నా వాళ్ళైనా మీ వాళ్ళైనా ఈ రోజు మన వాళ్ళయ్యారా?

'మన వాడే మనవాడు కాకపోతున్నప్పుడు నీ వాళ్ళు, నా వాళ్ళు మనవాళ్లు అవుతారా శ్యామలా! మనం వ్రాస్తున్న ఉత్తరాలకు సమాదానం వ్రాయకపోయినా మనియార్డరు మాత్రం మరిచిపోకుండా పంపుతున్నాడు కని పెంచిన ఋణం తీర్చుకుంటున్నాడు అదైనా ఎంత కష్టపడి పంపుతున్నాడో? అందుకే వాడికి భారం కాకూడదన్న ఉద్దేశంతో మనియార్డరును త్రిప్ప పంపేసాను "

ఎంతైనా వాడికి మనం తల్లిదండ్రులమండి, వాడు బాధపడతాడు మీరు చేసనపనికి

లేదు శ్యామలా! వాడు బాదపడడు బాదపడే వాడే అయితే సరిపోవడం లేదు, కాస్త ఎక్కువ పంపు అని వ్రాసినప్పుడు ఇది పంపడానికే నేను బాధపడాల్సొస్తుంది, సరిపుచ్చుకొండి అని






# ఈ వేమన పద్యాలు




ధార్మికునకుగాని ధర్మంబు దెలియదు
కష్టజీవి మేలు గానబోడు
నీరు చొరక లోతు నీయాన తెలియదు
విశ్వదాభిరామ వినురవేమ

అప్పుడు వాడు ఉత్తరం వ్రాస ఉండేవాడు కాదు వాడ దగ్గరకు తసుకెళ్తాను అని చెప్పనవాడు ఆ విషయాన్నే పూర్తిగా మరిచిపోయి ఉంటడు మనం ఎక్కడ వాడి దగ్గరకు చేరిపోతామోననే కదా అన్నేస అబద్ధాలు ఆడేడు ...? ఊళ్లో వచ్చి మన దగ్గరకు రాకుండా వెళ్లిపోయాడంటె. ఇంకా వాడ మిద నీకు నమ్మకం, ఆశ ఉన్నాయా శ్యామలా!"

"పోన్లెండి, బాధపడకండి మనకు మాత్రంవాడు కాక ఇంకెవరున్నారు?

నేను బాధపడ్డంలేదు శ్యామలా! వాడికి ఇష్టంలేదో, కష్టమో మనకు సరిగ్గా తెలియనప్పుడు వాడని అనుకోవడం తప్పు బాధపడివాడు

## కొత్త జీవితం

పంపేదాన్ని వాడకే మిగిలిస్తే వాడకైనా కాస్త బాధ తగ్గుతుందని అలా చేసాను ..."

"మరి .

"మనం ఎలా బ్రతుకుతాం అని కదూ నీ అనుమానం? నా చదువైపోయాక ఉద్యోగం వచ్చింది

ఆతర్వాతే నిన్ను నేను చేసుకున్నాను అంటె వయస్సొచ్చినా భార్యను పెంచగలిగే సమర్థత వచ్చినప్పుడే నిన్ను పెళ్లిచేసుకున్నాను అవునా శ్యామలా?'

అవునన్నట్లు తల వూపింది శ్యామలమ్మ

వాళ్ళ లెక్కల్లోని వయసు వచ్చేసిందని గవర్నమెంటు నన్ను రిటైర్ చేసింది కాని నా లెక్కల్లో శక్తి పూర్తిగా సన్నగిల్లి పోలేదుగా? నా మెదడులో ఆలోచనలు ఆవిరై పోలేదుగా? నా శరీరంలో, నా ఆలోచనల్లో ముప్పైఅయిదేళ్ళ కార్మికుడున్నాడు వాడికున్నశక్తి అనంతం! ఆ శక్తికి మనల్ని పోషించే సామర్థ్యం ఉండదంటావా?

అంటె మిరనేది

ఏవుంది శ్యామలా కొడుకంటూ ఉన్నాడనే కదా మనం వాడు చూస్తాడని దెర్యపడ్డాం మరి ఆ కొడుకులు లెనివాళ్ళు ఎందరు లేరుఈ లోకంలో? వాళ్ళందరూ బ్రతకడంలేదా?

సంపాదించిన సొమ్మైనా ఉండాలి కనిపెంచిన బిడ్డలైనా ఉండాలి అంటారు అందుకే

ఆ రెండూ మనకి లేవని అనుకున్నా నాలో ధైర్యం ఉంది శ్యామలా! కన్నబిడ్డల్ని పెంచే బాధ్యత తీసుకున్నావాళ్ళు తప్పకుండా చూస్తారనివాళ్ళ మిద ఆధారపడే స్థితి ఏ తల్లిదండ్రులూ తెచ్చుకోగూడదని అన్పిస్తుంది నాకప్పుడు చూసే కొడుకులుంటె అదృష్టమే! కాని వాళ్ళు చూడకపోతే ? అందుకేవాడు చూస్తాడన్న ఆశ ఆలోచన మానేసి ప్రయత్నించాను నా ప్రయత్నం నా అనుభవం మనం దర్జాగా బ్రతగ్గలిగే ఉద్యోగం తెచ్చిపెట్టింది

ఉద్యోగమా?

అవును శ్యామలా ఉద్యోగమే ఎ బి సి పాబ్లికేషన్స్‌లో చిన్నదో పెద్దదో నా బలవంతం మిద మిగిలిన ఈ గూడు ఉంది ఈ ఉద్యోగం ఉంది మనకింక బెంగ ఎందుకు శ్యామలా? ఒకరు చూడాల్సిన అవసరం మనకింక లేదు ఒకప్పుడు ఉద్యోగం వచ్చాక పెళ్లి చెసుకుని నితో జీవితాన్ని ప్రారంభించాను మళ్లి ఇప్పుడు ఉద్యోగం సంపాదించుకొని నితో మరో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాను ఈ క్రొత్తసంసార రథానికి సారథివి నివే శ్యామలా! అని రఘురామయ్యగారు లాల్చి జేబులోంచి కొన్ని నోట్లను తీసి శ్యామలమ్మ చెతిలో ఉంచారు

చేతిలో రెప రెపలాడుతున్న నోట్లను, భర్తను మార్చి మార్చి చూసింది శ్యామలమ్మ

'అడ్వాన్సిచ్చారు జీతం ఆరొందలు .'

"మి దగ్గరే ఉంచండి అని తిరిగిచ్చేయబోయింది శ్యామలమ్మ

"వద్దు శ్యామలా! వాటిని నీ దగ్గరే ఉంచు .. చెప్పానుగా సారథివి నివే అని!' అని శ్యామలమ్మ చెయిని పట్టుకుని ప్రెమగా నొక్కారు రఘురామయ్యగారు

శ్యామలమ్మ కనుకొలకుల్లో చేరిన కన్నీరు నిశ్శబ్దంగా జారిపోయింది .. భర్త చేయిని తలక్రింద పెట్టుకుని అతని ఒడిలో తలపెట్టి తృప్తిగా నిట్టూర్చింది శ్యామలమ్మ రఘురామయ్యగారు ఆమె తలను ప్రెమగా నిమిరారు

వాన పూర్తిగా వెలసిపోయింది! □